## మహిళా సాధికారతే సీఎం చంద్రబాబు లక్ష్యం :మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు,మే 10,(నవభూమి)::**నెల్లూరు నగరంలోని 52వ డివిజన్లో బీసీ కార్పొరేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని రాష్ట్ర పురపాలక మరియు పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయనకు డివిజన్ ప్రజలు,నాయకులు ఘన స్వాగతం పలికారు.అనంతరం కుట్టు శిక్షకులను వివరాలు అడిగి మంత్రి తెలుసుకున్నారు.మహిళా సాధికారతపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి పెట్టారని,మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేయాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం అని తెలిపారు..జిల్లాలో 4967 మందికి మిషన్ లు ఇవ్వటం తో పాటు శిక్షణ ఇప్పిస్తున్నామని,వృత్తిలో నైపుణ్యత పెంచేందుకోసం రోజుకి రెండు షిఫ్టుల్లో 72 మందికి ట్రైనింగ్ ఇస్తున్నామని అందులో ఒక్కొక్కరిపై 21700 రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తుందని తెలిపారు.10 కోట్ల 80 లక్షల రూపాయలు కుట్టు మిషన్ లు,శిక్షణకు నెల్లూరు జిల్లాకు కేటాయించమన్నారు.ఎంఎస్ ఎంఈ నడుపుతున్న రమాదేవి ఆర్గనైజేషన్ ని హైదరాబాద్ లో ప్రారంభించామని,54 వ డివిజన్ లో 12 కోట్లతో ఎంఎస్ ఎంఈ పార్కు భవనం కడుతున్నామన్నారు.26 యూనిట్లలో 100 మందికి అవకాశం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,నగర అధ్యక్షుడు మామిడాల మధు,టిడిపి సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ మాజీ జెడ్పీటిసి విజేత రెడ్డి,కార్పొరేటర్ అస్సామొయిసుద్దీన్ ప్రెసిడెంట్ వెంకయ్య యాదవ్,మైనారిటీ ప్రెసిడెంట్ సయ్యద్ ఇక్బాల్,జనరల్ సెక్రటరీ పాశమోహిద్దీన్,సుధీర్,టిడిపి ముఖ్య నేతలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ బాబు జన్మదిన వేడుకలు




**దెందులూరు మే 10 నవభూమి:** చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత,పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,నిరంతర శ్రామిక,చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్‌కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని తెలుగుదేశం పార్టీ యువనేత కలరాయినిగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు నందిగాం తిలక్ బాబి అన్నారు. చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ బాబు జన్మదిన సందర్భంగా బాబి అభిమానులు ఎమ్మెల్యే అభిమానులు పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో భారీకే కట్ చేసి చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుగు యువత నేత యువ నేత తిలక్ బాబి శుభాకాంక్షలు ఎమ్మెల్యేకు తెలిపారు.

## గాలాయగూడెం గ్రామ టిడిపి అధ్యక్షుడిగా పూజారి శ్రీను ఏకగ్రీవ ఎన్నిక

### పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రూపులు లేకుండా సమన్వయంతో పని చేయండి

### దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి మిల్లు బాబు సూచన





**దెందులూరు మే 10 నవభూమి :**తెలుగుదేశం పార్టీ అభివృద్ధి సంక్షేమమే ఏకైక లక్ష్యంగా చిన్నచిన్న మనస్పర్ధలు ఉన్నప్పటికీ గ్రామ పార్టీని మరింత క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు అన్నారు శనివారం మండలం గాలాయగూడెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్నిక కార్యక్రమంలో పాల్గొన్న దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లుబాబు క్లస్టర్ ఇంచార్జ్ కొండయ్య చౌదరి , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని ఆధ్వర్యంలో గ్రామ తెలుగుదేశం పార్టీ రెండోసారి అధ్యక్షులుగా పూజారి శ్రీనివాసరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వరరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ఏనుగు రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పూజారి రాజశేఖర్, దోరేపల్లి రమేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో నిత్యసర సరుకుల అందజేత



**దెందులూరు మే 10 నవభూమి :**దెందులూరు మండలం అక్కిరెడ్డి గూడెం గ్రామం లో ఇటీవల కాలం లో అనారోగ్యంతో మృతి చెందిన ఎల్లమెల్లి ప్రసాద్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 25ల బియ్యం అందజేసిన మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు తనగల శేఖర్ మాదిగ అనంతరం, ఇటీవల మృతి చెందిన ప్రసాద్ చిత్ర పటానికి పూల మాల వేసి, నివాళులు అర్పిస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు తనగాల శేఖర్ మాదిగ,మరియు మన ఇరు గ్రామ పెద్దలు తనగాల వెంకటేశ్వరరావు, సొంగ సోమయ్య, ముల్లంగి మత్తయ్య, కొండపల్లి శేఖర్, యర్రా దావీదు, యాళ్లమెల్లి మద్దియ్య, తనగాల జర్జి మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యువతకు ఉచిత శిక్షణ



**దెందులూరు మే 10 నవభూమి:** ఏలూరు జిల్లా భీమడోలు మండలం శనివారం జరిగిన కార్యక్రమంలోజిల్లాలోని నిరుద్యోగ యువతకు ఏపీ.ఎస్.ఎస్.డి.సి. ద్వారా శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల, భీమడోలు లో ఆఫీస్ అసిస్టెంట్, డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సు లో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు స్కిల్ డెవలప్మెంట్ ఏలూరు జిల్లా అధికారి ఎన్. జితేంద్ర బాబు తెలిపారు. పదో తరగతి ఆ పైన ఉత్తీర్ణులైన వారు 18 నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. చివరి తేదీ 13-05-2025. వివరాలకు: 8184887146. నెంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

# బాబూ..చరిత్రను వక్రీకరించొద్దు

◆ నీ హయాంలో శంకుస్థాపనలకే హంద్రీనీవా పరిమితం ◆ 40 టీఎంసీల నుంచి 5 టీఎంసీలకు కుదించిన ఘనత నీదే ◆ వైఎస్ఆర్ సీఎం అయ్యాకే హంద్రీనీవా పరుగులు ◆ 2012 నుంచే జీడిపల్లికి హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు ◆ జగన్ సీఎం అయ్యాక హంద్రీనీవా సామర్థ్యం 6300 క్యూసెక్కులకు పెంచుతూ జీవో




**అనంతపురం బ్యూరో మే 10 నవభూమి :**హంద్రీనీవా విషయంలో చరిత్రను వక్రీకరించొద్దని సీఎం చంద్రబాబుకు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి హితవు పలికారు. చంద్రబాబు పాలనలో హంద్రీనీవాను శంకుస్థాపనలకే పరిమితం చేశారని, వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాకే పనులు పరుగు పెట్టాయన్నారు. దాని ఫలితంగానే 2012 నుంచి జిల్లాకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు వస్తున్నాయని స్పష్టం చేశారు. శనివారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. వజ్రకరూరు మండలం ఛాయాపురం పర్యటనలో సీఎం చంద్రబాబు హంద్రీనీవా విషయంలో చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. ఆయన ఏమన్నారంటే " నిన్న పర్యటనలో చంద్రబాబు మాటతీరు చూస్తుంటే ఆయనలో ఏమీ మార్పు రాలేదని అర్థమవుతోంది. చంద్రబాబు రాజకీయ జీవితమంతా అపద్ధాలతోనే గడుపుతున్నారు. చేయని పనులను కూడా తానే చేసినట్లు చెప్పుకోవడానికి నిన్న పరిమితం అయ్యారు. చంద్రబాబు, మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కేవలం ప్రచారం చేసుకోవడానికే సమావేశాన్ని వాడుకున్నారు. జగన్ సీఎంగా ఉన్నప్పుడు హంద్రీనీవాకు గంపెడు మట్టి కూడా వేయలేదని చెప్పుకోవడానికే వాళ్లు పరిమితం అయ్యారు. చంద్రబాబు పాలనలోనే హంద్రీనీవా పూర్తి చేసుకున్నట్లు మాట్లాడారు. ఇది అవాస్తవం. కృష్ణా జలాల కోసం ఇక్కడ దశాబ్దాలుగా పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి. దాని ఫలితమే హంద్రీనీవా ప్రాజెక్టు. 1983లో ఎన్టీఆర్ ఓడీచెరువు వద్ద హంద్రీనీవాకు ఫౌండేషన్ వేశారు. ఆయన అధికారంలో ఉన్నన్నాళ్లూ ఎక్కడా పనులు జరగలేదు. 1996 మార్చి 11వ తేదీన ఉరవకొండలోని పోలీస్‌స్టేషన్ ఎదుట చంద్రబాబు మరోసారి హంద్రీనీవాకు ఫౌండేషన్ వేశారు. అప్పట్లో పరిటాల రవీంద్ర, సీపీఐ రామకృష్ణ, ఉరవకొండలో పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. 1999 ఎన్నికలు వచ్చే సమయానికి కూడా గంప మన్ను తీయలేదు. చివరకు ఫౌండేషన్ వేసినందుకు కాంట్రాక్టర్‌కు డబ్బులు కూడా ఇవ్వలేదు. మళ్లీ 1999 జూలై 9వ తేదీన ఆత్మకూరులో 40 టీఎంసీల హంద్రీనీవాను 5 టీఎంసీలకు కుదించి శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పనుల్లో ఎలాంటి పురోగతి లేదు. 2004లో వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎం అయ్యాక 2005లో ఉరవకొండలో మళ్లీ 40 టీఎంసీలతోనే శంకుస్థాపన చేశాకే పనులు ప్రారంభం అయ్యాయి. మల్యాల నుంచి 12 పంపుల ద్వారా జీడిపల్లికి మొదటి దశ, జీడిపల్లి నుంచి పుంగనూరు వరకు రెండో దశ పనులు చేపట్టారు. 6.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలని తలచారు. వైఎస్ఆర్ హయాంలోనే హంద్రీనీవాకు సుమారు రూ.5 వేల కోట్లకు పైగా ఖర్చు చేశాం. 2012 నవంబర్ 18వ తేదీన మల్యాలలో కృష్ణా జలాలను హంద్రీనీవా ద్వారా అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి విడుదల చేస్తే నేను, రఘువీరారెడ్డితో పాటు ఎంతో మంది నాయకులు నీటి వెంబడి పాదయాత్ర చేశాం. 2012 నవంబర్ 29వ తేదీన జీడిపల్లికి నీరు తెచ్చాం. ఆ రోజు జీడిపల్లిలో జరిగిన సభకు పయ్యావుల కేశవే అధ్యక్షత వహించారు. ఇది జగమెరిగిన సత్యం. చరిత్రను మూసిపెట్టి ప్రజలను తప్పుదోవపట్టించాలని నిన్న చంద్రబాబు ప్రయత్నించారు. వాస్తవానికి చంద్రబాబు చేసిన ద్రోహం వల్లే హంద్రీనీవా ఆలస్యం అయ్యింది. చంద్రబాబు 1996లో శంకుస్థాపన చేసిన తర్వాత పనులు పూర్తి చేసి ఉంటే ఈ రోజు మనకు నికర జలాలు అందేవి. కానీ, నేటికీ మిగులు జలాలపై హంద్రీనీవా ఆధారపడిందంటే అది చంద్రబాబు నిర్లక్ష్యం వల్లే. రాయలసీమకు చంద్రబాబు ద్రోహం చేసి వాటిని దాచిపెట్టడానికి ప్రయత్నిస్తున్నారు. 2014 నుంచి 2019 వరకు సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు కూడా హంద్రీనీవా సామర్థ్యం పెంచాలని, విస్తరించాలని మేం కోరాం. కానీ ఆయన పట్టించుకోలేదు. 2019లో వైఎస్ జగన్ సీఎం అయ్యాక కంటి వెలుగు కార్యక్రమానికి అనంతపురానికి వచ్చిన సమయంలో హంద్రీనీవా సామర్థ్యం పెంచాలని కోరాం. ఆనాడు మాట ఇచ్చిన ప్రకారమే 6300 క్యూసెక్కుల సామర్థ్యంతో హంద్రీనీవా విస్తరణకు అనుమతిస్తూ జీవో కూడా వైసీపీ హయాంలో ఇచ్చారు. వైసీపీ హయాంలోనే రూ.4647 కోట్లతో టెండర్లు కూడా పూర్తయ్యాయి. కానీ 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ టెండర్లు రద్దు చేసి మళ్లీ 3850 క్యూసెక్కులకే హంద్రీనీవా విస్తరణ పనులు చేపడుతున్నారు. గత ఎన్నికల సమయంలో హంద్రీనీవా సామర్థ్యాన్ని 10 వేల క్యూసెక్కులకు చేస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. కానీ నేడు రాయలసీమకు ద్రోహం చేస్తున్నారు. 3850 క్యూసెక్కులతో జీడిపల్లికి నీరు రావాల్సి ఉంటే సాంకేతిక కారణాలతో నేడు 2200 క్యూసెక్కులే వస్తున్నాయి. రెండో దశలో జీడిపల్లి నుంచి 1200 క్యూసెక్కులే వస్తున్నాయి. ఆ మేరకే అక్కడ లైనింగ్ చేయడం అంటే ఇక్కడ రైతాంగాన్ని ద్రోహం చేసినట్లే. అనంతపురం, చిత్తూరు జిల్లాలకు కృష్ణా జలాలు, హంద్రీనీవానే ఆధారం అనే విషయాన్ని మర్చిపోవద్దు. ఈ రోజు కియా వచ్చిందంటే గొల్లపల్లి రిజర్వాయర్ వల్లే అంటున్నారు. మరి భవిష్యత్‌లో ఎక్కువ పరిశ్రమలు రావాలంటే నీరు ఎలా తెస్తారు? రాష్ట్ర విభజన తర్వాత శ్రీశైలం ప్రాజెక్టుపైన తెలంగాణకు కూడా హక్కు ఉంది. వాళ్లు నీరు ఎప్పుడు కావాలంటే అప్పుడు వాడుకుంటున్నారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో తక్కువ సమయంలో ఎక్కువ నీటిని తరలించే ఏర్పాట్లు చేస్తేనే రాయలసీమకు ప్రయోజనం. అందుకే హంద్రీనీవా సామర్థ్యం 10 వేల క్యూసెక్కులకు చేయాలని కోరుతున్నాం. ఇది జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల డిమాండ్. ఇప్పటికైనా మాపై విమర్శలు మానుకుని జిల్లా భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని హంద్రీనీవా సామర్థ్యంను 10 వేల క్యూసెక్కులకు పెంచాలి. జిల్లాలోని టీడీపీ, బీజేపీ నాయకులకు మమ్మల్ని విమర్శిస్తే ఏమీ రాదు. మేం గాలిమాటలు కబుర్లు చెప్పడం లేదు. ప్రజలకు మంచి చేయాలని కోరుతున్నాం. మీరు చంద్రబాబు వద్ద దూదూ బసవన్న అంటే తలలు ఊపకుండా ప్రజలకు మేలు చేసే నిర్ణయం తీసుకోండి. ఇక నిన్న సభలో జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులపై ఒక్కరు కూడా మాట్లాడకపోవడం బాధాకరం. ఉరవకొండ నియోకవర్గంలో మిర్చి సాగు అధికం. కానీ ధర లేదు. కందులు, శనగ, పత్తి పంటలకు గిట్టుబాటు ధరలు లేవు. అయినా ఎవరూ మాట్లాడలేదు. మేం డిమాండ్ చేసేది ఒక్కటే..! హంద్రీనీవా లైనింగ్ పనులను వెంటనే స్టాప్ చేసి 10 వేల క్యూసెక్కులకు హంద్రీనీవా సామర్థ్యం పెంచేలా చేయండి. అప్పుడే చరిత్రలో మీ పేరు నిలబడి పోతుంది. లేకపోతే చరిత్రలో సీమ ద్రోహిగా చంద్రబాబు మిగిలిపోతారు" అని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు.వీరజవాన్ మురళినాయక్‌కు జోహార్లు యుద్ధభూమిలో వీరమరణం పొందిన శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాకు చెందిన మురళినాయక్‌కు వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి జోహార్లు అర్పించారు. పాకిస్తాన్‌తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడుతూ మురళీ నాయక్ మృత్యుఒడికి చేరడం బాధాకరమన్నారు. మురళి నాయక్ త్యాగాన్ని ఈ దేశం ఎప్పటికీ మరువదని చెప్పారు. ఆయన చూపిన ధైర్యసాహసాలు ఈ దేశానికి గర్వకారణమన్నారు. ఆ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ దేశమంతా మురళి నాయక్ కుటుంబానికి అండగా ఉంటుందని చెప్పారు.


## పశు బీమాను సమర్థవంతంగా అమలు చేయండి



**దెందులూరు మే 10 నవభూమి:** రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉందనే భరోసా కల్పించండి" : విజయవాడలో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ సంచాలకులు టి. దామోదర్ నాయుడుతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భేటీ."పశు భీమాను దెందులూరు నియోజకవర్గంలో మరింత సమర్థవంతంగా అమలు చేసేలా చర్యలు చేపట్టినట్టు" దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.పెదవేగి మండలం దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ప్రజలు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు , పలు ఆహ్వాన పత్రికలు అందించేశారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సత్వరమే వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజక వర్గంలో అధిక శాతం మంది రైతులు పాడి ని ఆధారంగా చేసుకుని జీవిస్తున్నారు అని, రోజుకి అత్యధికంగా పాల ఉత్పత్తి చేసే గ్రామాలు కూడా దెందులూరు నియోజకవర్గ పరిధిలోనే ఉన్నాయని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ విధముగా చూస్తే మొత్తం దెందులూరు నియోజకవర్గ పరిధిలో సుమారు లక్షకు పైగా పశు జనాభా కలిగి ఉందని అన్నారు. దురదృష్టవశాత్తు ఏదైనా దుర్ఘటన జరిగి పశువులు మరణిస్తే ఆ రైతుల బాధ వర్ణనాతీతంగా ఉంటుంది అని, అటువంటి నేపథ్యంలో రైతులకు అండగా ఉండే విధంగా పశు బీమాను నియోజకవర్గ పరిధిలో మరింత సమర్థవంతంగా అమలు చేసేలా చర్యలు చేపట్టాలని పశుసంవర్ధక శాఖ అధికారులకు కూడా సూచించడం జరిగిందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ నేపథ్యంలో శనివారం ఉదయం విజయవాడ లబ్బీపేటలోని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆ శాఖ రాష్ట్ర సంచాలకులు టి.దామోదర్ నాయుడుతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భేటీ అయ్యారు. దెందులూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న పశుజనాభాకు తగ్గట్టుగా పశు బీమా కూడా అమలు జరిగేటట్లు చర్యలు చేపట్టాలని, ఆవు గేదె,మేక గొర్రె వంటి జీవాల ద్వారా జీవనోపాధితో బతుకుతున్న రైతులకు ప్రభుత్వం అన్ని విధాల అండగా ఉన్నామని భరోసా కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు.



## దెందులూరు తెలుగు యువత అధ్యక్షుడిగా బాలకృష్ణ బాలు యాదవ్ నియామకం



**దెందులూరు మే 10 నవభూమి:**నియోజకవర్గ ముఖ్య కేంద్రమైన దెందులూరు గ్రామ తెలుగు యువత అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ యువ నేత దెందులూరు గ్రామపంచాయతీ వార్డ్ నెంబర్ బుర్లే బాలకృష్ణ (బాలు) యాదవ్ ను దెందులూరు గ్రామ తెలుగు యువత అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, దెందులూరు క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, మాజీ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరమాచినేని ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు గ్రామ తెలుగు యువత అధ్యక్షుడిగా ఎంపికైన బాలకృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో బలేపేతం చేస్తూ పార్టీ ఆదేశాలను తప్పకుండా పాటిస్తూ అందరిని సమన్వయం చేసుకొని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ ఆదేశాలను మండల పార్టీ గ్రామ పార్టీ ఆదేశాలతో పార్టీని మరింత బలోపేతానికి తన వంతు కృషి చేస్తారని బాలకృష్ణ యాదవ్ అన్నారు.

### బద్వేల్ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో

# విజ్ఞాన విహార యాత్ర



**కాశినాయన మే 10 ( నవ భూమి):**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, విజ్ఞాన విహార యాత్ర బద్వేల్ డిపో ఆధ్వర్యంలో ప్రత్యేక బస్సులు నడుపుతుందనివిద్యాసంస్థలు, ప్రజలు, విద్యార్థులు, భక్తులు సద్వినియోగం చేసుకోవాలని బద్వేలు డిపో మేనేజర్ నిరంజన్ తెలిపారు. శనివారం పోరుమామిళ్ళలోని ఆర్టీసీబస్టాం డ్ ను పరిశీలించారు. ఈసందర్భం గా ఆయన మీడియా తో మాట్లా డుతూ బద్వేల్ డిపో నుండి ఈనెల 18 వ తేది ఆదివారము ఉదయం 06.59 నిమిషములకు శ్రీహరికోట శ్రీశాట్-1బి రాకెట్ ద్వారా పీఎస్ఎల్ వి -సి61 ఉపగ్రహాన్నినండీ రాకెట్ ప్రయోగించనున్నారు.దీన్నిసందర్భిం చుటకు 17 రాత్రి10 గంటలకి ఎక్స్ ప్రెస్ నునడుపుతున్నామనిఒక్కొక్క రికి టికెట్ ధర బద్వేల్ నుండి.800 రూపాయలు ఉందన్నారు. ఉదయం 6.59 గంట లకు రాకెట్ లాంచింగ్ చూసినతరువాతపరిసరప్రాంతాలైన.సూళ్ళూరు పేట అమ్మవారి గుడి (చెంగాలమ్మ గుడి), పులిఖాట్ సర స్సు. నేలపట్టుపక్షులనివాసక్షేత్రం, పెంచలకోన,కూడాచూపుతామన్నారు. ఇస్రో స్లాట్ బుకింగ్ కొరకువిద్యా సంస్థలనుండిరిజిస్ట్రేషన్ విద్యార్థు ల ఆన్లైన్ రిజి స్ట్రేషన్ కొరకుమీవిద్యాసంస్థనుండివచ్చేవారివిద్యార్థిని,విద్యార్థి,టీచర్లు/లెక్చరర్లు/హెడ్మాస్ట ర్లు, విద్యాసం స్థల కరస్పాండెంట్లు ఆధార్ కార్డులు జీరాక్స్ మాకుఇవ్వా లని కోరారు.అదేవిధంగాపెంచలకోన స్వయంభు శ్రీ పెనుశిల లక్ష్మీ నృసింహ స్వామి వారి బ్రహ్మోత్సవములను పురస్క రించుకుని 10వతేది శనివారంనుండి 12 వతేదిసోమవారం వరకు గంట గంటకు బద్వేలునుండిప్రత్యేక బస్సు లు పెంచలకోనకు నడుపబడుతా యన్నారు.అదేవిధంగాఈనెల17తేదీశుక్రవారం రాత్రి 8 గంటలకు బయలు దేరి వివిధప్రదేశాలుచూసుకొనిమైసూరు ప్యాలెస్ విహార యాత్ర బస్సును నడుపుతున్నామని 19వతేది ఆది వారం ఉదయం బద్వేలకు చేరుతుందన్నారు.ఇందులోబృందావన్ గార్డె న్స్ (మ్యూజికల్ లైట్ షో), చామరా జేంద్ర జూలాజికల్ పార్క్, శాండ్ మ్యూ జియం, మహారాజా ప్యాలెస్, సెలెబ్రిటీవక్స్, మ్యూజియం,లుచూపడుతుందన్నారు. ఇందులోఒక్కొక్క రికి 1800 రూపాయల టికెట్ చెల్లించాలని కోరారు. ప్రతిఒక్కరుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు మరిన్ని వివరాలకు 9959225779 సంప్ర దించాలని కోరారు.

## ఆర్డీటీ డైరెక్టర్ మాంచో ఫెర్రర్‌ను కలిసిన రాష్ట్ర మంత్రులు



**అనంతపురం మే10 నవ భూమి :**ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మాంచో ఫెర్రర్ ను రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్ , సత్యకుమార్ యాదవ్ లు శనివారం ఆర్డిటి కార్యాలయంలోమర్యాదపూర్వకంగా కలిశారు.ఇరువురూ కేంద్ర ప్రభుత్వం వద్ద పలుకుబడి కలవారే. ఆర్డిటి ఎదుర్కొంటున్న ఎఫ్ సి ఆర్ ఎ అనుమతి నిరాకరించడంతో ఆర్డిటి సంస్థకు నిధులు నిలుపుదల కావడంతో ఆర్డిటి సంస్థ చేస్తున్న పనులకు ఆటంకం కలుగుతుంది. కాబట్టి ఆర్డిటి డైరెక్టర్ మంచో ఫెర్రర్ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని మంత్రులను కోరారు. త్వరలో ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ కావడానికి కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ లు హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. గత మూడు సంవత్సరాల నుంచి ఎస్ సి ఆర్ ఏ అనుమతి నిరాకరించడంతో ఆర్డిటి సంస్థకు నిధులు రాకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగలేదని కేంద్ర ప్రభుత్వం స్పందించి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని మంత్రులను ఆర్డిటి ప్రోగ్రాం డైరెక్టర్ మంచో ఫెర్రర్ కోరారు.

నవభూమి
www.navabhoomi.in
7 విజయవాడ
ఆదివారం
11,మే,2025



రాజంపేట-నవభూమి :అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాకను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని అన్నమయ్య ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ మేడసాని మోహనను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పోతుగుంట రమేషనాయుడు, ఉద్దండం సుబ్రమణ్యం,

# అన్నమయ్య జన్మస్థలిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలి

జీకే నాగరాజు కోరారు. 108 అడుగుల అన్నమయ్య విగ్రహం, థీమ్‌పార్కును పరిశీలించడానికి వచ్చిన ఆయన్ను కలిసి సత్కరించారు. అలాగే అన్నమయ్య సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేషనాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు వై.సురేషరాజు, జవ్వాజి అదృష్టదీపుడు, గ్రామస్థులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుమలలో అన్నమయ్య ఏర్పాటు చేసిన హుండీలో నుంచి ఒక శాతం ఆయన జన్మస్థలి తాళ్లపాక అభివృద్ధికి నిధులు కేటాయించి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలన్నారు. 600 జయంతి ఉత్సవాలకు కేటాయించిన బడ్జెట్‌లో కనీసం 50 శాతం కేటాయిస్తే ఉత్సవాలను ఘనంగా నిర్వహించవచ్చునన్నారు. తాళ్లపాక, ఎంజీపురం, బోయనపల్లె పంచాయతీలను మెగా టౌనషిపగా చేస్తామని 600 జయంతి ఉత్సవాల్లో అప్పటి ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా నేటికి పట్టించుకునేవారు లేరన్నారు. ముఖద్వారం నుంచి తాళ్లపాక గ్రామం వరకు డబుల్ రహదారితో పాటు ఉద్యానవనం ఏర్పాటు, మొక్కలు పెంచుతామని చెప్పి ఆ హామీ కలగానే మిగిలిందన్నారు. ఇందుకు స్పందించిన మేడసాని మోహన మాట్లాడుతూ అన్ని సమస్యలపై ఈవో, చైర్మన, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువు కాల పరిమితి మరో 10 రోజులుపెంచాలి


### అదనంగా కొత్త యూనిట్లను చేర్చాలి దళిత సేన డిమాండ్



**దెందులూరు మే 10 నవభూమి :**దళిత సేన ఏలూరు జిల్లా ముఖ్య నాయకుల సమావేశం ఏలూరులో జరిగింది ఈ సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ ఎస్సీల ఆర్థిక అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలను విడుదల చాలా సంతోషకరమైన విషయం కానీ ఎస్సీలు లోని 59 ఉప కులాలకు ఉపయోగపడే విధంగా కులవృత్తులు ఆధారంగా యూనిట్లు రూపకల్పన లేదని ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి సరిచేయాలని అదనంగా క్రొత్త యూనిట్లు అయిన చెప్పులు వ్యాపార తయారీ మరియు నిర్వహణ, కిరాణా షాపులు నిర్వహణ, జనరల్ స్టోర్ నిర్వహణ ,బట్టల వ్యాపార నిర్వహణ, టెంట్ హౌస్ నిర్వహణ మొదలగు యూనిట్లను పొందుపరచాలని రాష్ట్ర ప్రభుత్వానికి రవి ప్రకాష్ విజ్ఞప్తి చేస్తూ దరఖాస్తు గడువు కాలపరిమితి మరో పది రోజులు పెంచాలని అర్హులకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో దళిత సేన ఏలూరు జిల్లా ఇన్చార్జి మరియు జనరల్ సెక్రటరీ ఈదియా మరియు దళిత సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికాకొల్లు స్టాలిన్ లింగపాలెం మండల బీసీ సెల్ అధ్యక్షులు కొప్పుల నాగేందర్ కార్యదర్శి లక్క పాము దాసు మటన్ గూడెం గ్రామ అధ్యక్షులు మోహన్ రావు మొదలకు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరమ్మ కుంటలో అభయాంజనేయ స్వామి దేవాలయం పునఃప్రతిష్ట కార్యక్రమం

### పాల్గొన్న దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్





**దెందులూరు మే 10 నవభూమి :**పెదపాడు మండలం వీరమ్మ కుంట గ్రామంలో అభయాంజనేయ స్వామి దేవాలయ పున ప్రతిష్ట కార్యక్రమం అత్యంత ఘనంగా వైభవంగా కనుల పండుగ గా వేద పండితుల మంత్రోచ్చారణ లు జై శ్రీరామ్ జై హనుమాన్ భగవన్నామ స్మరణ నడుమ శనివారం ఘనంగా జరిగింది. వీరమ్మ కుంట గ్రామ ప్రముఖులు కలిపిండు సత్యం శివలీల దంపతులు అందజేసిన అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టను ఉదయం 82 నిమిషాలకు బ్రహ్మశ్రీ మైలవరపు కృష్ణ ప్రసాద్ శాస్త్రి ఆధ్వర్యంలో సంప్రదాయ బద్దంగా వేదమంత్రాలు సాక్షిగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయపర ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పునప్రతిష్ట కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమం అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలిపింది అప్పారావు బోను శ్రీనివాసరావు రెడ్డి లక్ష్మణరావు బోను సాంబశివరావు. టిడిపి నేత గుత్తా అనిల్ తో పాటు పలువురు వీరమ్మకుంట గ్రామస్తులు పాల్గొన్నారు.

# దెందులూరు గ్రామ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ నియామకం

### ఏకగ్రీవంగా నియమించిన పార్టీ పెద్దలు కొండయ్య చౌదరి ఇప్పిలి వెంకటేశ్వరరావు

**దెందులూరు మే 10 నవభూమి :**తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకొని దెందులూరు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వీరమాచినేని ప్రభాకర్ ,దెందులూరు క్లస్టర్ ఇంచార్జ్ గారపాటి కొండయ్య చౌదరి తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత ఇప్పిలి వెంకటేశ్వరరావు యాదవ్, గ్రామ సర్పంచ్ తోట ఏసమ్మ, ఏపీ యాదవ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పెనుబోయిన మహేష్ యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంపంగి వేణుగోపాల తిలక్, లు అన్నారు. దెందులూరు తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులుగా కొల్లిపర్ల త్రినాధ్ వేణు భాస్కర్, ఉపాధ్యక్షులుగా ఎండ్రపాటి కానుక, జనరల్ సెక్రటరీగా బత్తిన వెంకట రమేష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా బేతాళ పాపారావు మక్క సింహాచలం దుంగల గోపి సెక్రటరీలుగా చింతకుంట శివాజీ, పి లక్ష్మణరావు మరీదు తులసీరామ్, ట్రెజరర్ గా రుద్రబోయిన వీర్రాజు లను గ్రామ తెలుగుదేశం పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.



# రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన విజయవంతం

◆ బాగా పనిచేసిన జిల్లా ఎస్పీ, జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులకు అభినందనలు ◆ జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రణాళికను మిషన్ మోడ్‌లో సిద్ధం చేయాలి ◆ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం, మే 10 నవభూమి :**వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన విజయవంతం కావడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం కోసం బాగా పని చేసిన జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా ఎస్పీ పి.జగదీష్, వివిధ శాఖల జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ అభినందించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటన, జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రణాళిక, తదితర అంశాలపై ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల తొమ్మిదవ తేదీన వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను వివిధ శాఖల జిల్లా అధికారులందరి కృషితో జయప్రదంగా నిర్వహించడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, హెచ్ఎన్ఎస్ఎస్ సిఈ, ఎస్ఈ, అధికారులు, జిల్లా టూరిజం అధికారి, హ్యాండ్లూమ్స్ ఏడి, డిఎఫ్ఓ, ఇతర శాఖల అందరూ బాగా పనిచేశారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా సంతోషం వ్యక్తం చేశారన్నారు. జిల్లా యంత్రాంగం నుంచి టూరిజం ఎకానమీ చరిత్ర తెలిసేలా కాఫీ టేబుల్ బుక్ ను జిల్లా టూరిజం అధికారి, తదితరులు తయారు చేశారని, జిల్లా కాఫీ టేబుల్ బుక్ బాగుందని రాష్ట్ర ముఖ్యమంత్రి తెలిపారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తన ప్రసంగంలో జిల్లాని అభినందించారన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ పనుల విషయంలో ఎస్ఈ, ఏఈలు వివరాలు బాగా తెలియజేశారని, రాష్ట్ర ముఖ్యమంత్రి హెచ్ఎన్ఎస్ఎస్ కెనాల్ లోకి దిగి పరిశీలించారని, సీఎం పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. సీఎం పర్యటనకు ఓవరాల్ ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ పగలు, రాత్రి పని చేశారని, చాలా బాగా విధులను నిర్వర్తించారని అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో జరిగిన కొన్ని లోపదోషాలపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మళ్ళీ వచ్చే పర్యటనకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికను, ఎస్ఓపిని సిద్ధం చేయాలన్నారు. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రణాళికను మిషన్ మోడ్ లో తయారు చేయాలన్నారు. సివిల్ డిఫరెన్స్ ప్రిపరేషన్ కు సంబంధించి జిల్లాస్థాయి కంట్రోల్ రూమ్ ఏర్పాటు, ఎమర్జెన్సీ ఆపరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఇందులో భాగంగా లాంగ్ సైరన్, షాట్ సైరన్ లను ప్రతి మండలంలో, మున్సిపాలిటీలలో, అనంతపురం కార్పొరేషన్ లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్డీవోలు, ఆయా మండలాల తహసిల్దార్లు క్రిటికల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కు సంబంధించి అన్ని వివరాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ మాట్లాడుతూ జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్రణాళిక ఉండాలని, ఇందుకు అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. బ్లాక్ అవుట్ కు సిద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పబ్లిక్ అవేర్నెస్ సిస్టంలు, లాంగ్ సైరన్, షాట్ సైరన్ ల గురించి తెలియజేయాలన్నారు. సోషల్ మీడియా, వాట్సాప్, తదితర వాటిలో తప్పుడు సమాచారం పంపించరాదన్నారు. డివిజన్, మండల స్థాయిలో కూడా జిల్లా డిజాస్టర్ మేనేజ్మెంట్ ప్లాన్ ని ఏర్పాటు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మాలోల, ఆర్డీఓ కేశవనాయుడు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, తహసీల్దార్ హరిప్రసాద్, ఆయా శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

### సీతారామపురం మండలంలో తెలుగుదేశం

# జెండా ఎగిరేలా చేస్తా- ఎమ్మెల్యే కాకర్ల సురేష్

◆ పార్టీలో వ్యక్తిగత అజెండాలు ఉండవు.. టిడిపి పార్టీ అజెండాను ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యం





**సీతారామపురం, (నవభూమి):**స్థానిక సంస్థలు జిల్లా పరిషత్ మండల పరిషత్ ఎన్నికలు వచ్చే సమయానికి సీతారాంపురం మండలంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడేలా చేస్తానని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ తెలిపారు. శనివారం నాడు తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీల ఎంపిక కార్యక్రమంలో భాగంగా పబ్బులేటిపల్లి సర్పంచ్ మద్దినేని ఆదెయ్యతో కలిసి ఆయన మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పతనావస్థకు చేరిందని తెలిపారు. రానున్న 2029 ఎన్నికల నాటికి 40 వేల మెజార్టీతో మరల తాను ఎమ్మెల్యే గెలుస్తానని తెలిపారు. పార్టీ పదవులు స్వీకరించిన ప్రతి ఒక్కరూ వారి వ్యక్తిగత అజెండా పక్కన పెట్టి రాష్ట్ర పార్టీ అజెండాను జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకుపోవడమే మనందరి కర్తవ్యం అని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలను నిర్వీరం చేసి అంబేద్కర్ రాజ్యాంగాన్ని మరిచి రాజారెడ్డి రాజ్యాంగం నడిపారని అందుచేతనే అనేకమంది జైలు పాలు అయ్యారన్నారు. పార్టీ పదవులు తీసుకున్న ప్రతి ఒక్కరూ ప్రతి గ్రామంలో పార్టీలకు అతీతంగా అందర్నీ కలుపుకొని పోయి తెలుగుదేశం పార్టీ లో చేరే విధంగా చూడాలని తెలిపారు. మండల స్థాయిలో చాలామంది నాయకులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నారని మాజీ శాసనసభ్యులు కంభం విజయరామరెడ్డి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ చంచల్ బాబు యాదవ్, మెట్టుకూరి చిరంజీవి రెడ్డి, వంటి నాయకులతో మాట్లాడి మండల నాయకత్వంతో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటానని తెలిపారు. తెలుగుదేశం నాయకులు చింతల శీను, కప్పా ప్రభాకర్ రాజు,ముత్తం శెట్టి చెన్నకేశవులు, వెంగళ శెట్టి వెంకటేశ్వర్లు, నాయకత్వంలో మండలంలో బలంగా ఉందని వీరి నాయకత్వాన్ని అందరూ బలపరచాలని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామంలో అభివృద్ధి పరుగులు తీసే విధంగా గ్రామ కమిటీలు పనిచేయాలని తెలిపారు. పదవులు రానివారికి మలి విడత పదవుల్లో అవకాశాలు వస్తాయని తెలిపారు. ఒకసారి పదవిలో కొనసాగిన వారు మరోసారి వారి పనితీరు బట్టే ప్రమోషన్ ఉంటుందని, లేకపోతే కొత్తవారికి అవకాశాలు ఇస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రతి ఇంటి నుండి పారిశ్రామికవేత్తలను

# తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యం




**బాపట్ల-నవభూమి :** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనల్లో భాగంగా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల కొరకు ప్రభుత్వమే అన్ని సమకూరుస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల మండలం తూర్పు బాపట్ల కొండబొట్లపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల పక్కనే ఏర్పాటు చేయనున్న ఎం ఎస్ ఎం ఈ ఎఫ్ ఎఫ్ సి (సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల, ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి శనివారం భూమి పూజ చేశారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఇంటి నుండి పారిశ్రామికవేత్తలను తయారు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో సూక్ష్మ, చిన్న పరిశ్రమల కొరకు ఇండస్ట్రియల్ పార్క్ నిర్మిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సంకల్పం తక్షణమే అమల్లోకి వచ్చేలా ప్రభుత్వం వేగంగా పనిచేస్తుందన్నారు. ప్రకటించిన వెంటనే భూమిని గుర్తించడం, నిర్మాణ పనులు ప్రారంభించడానికి ఏర్పాట్లు జరిగాయన్నారు. మొదటిగా బాపట్లలో 4.5 ఎకరాల భూమిలో పార్క్ నిర్మిస్తున్నట్లు వివరించారు. జాతీయ రహదారికి పక్కనే పార్క్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం నుంచి ఈ పార్క్ కి రూ.12 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. రెండు నుంచి మూడు అంతస్తులు ఉండేలా 80 గదులు నిర్మిస్తున్నామన్నారు. ఇందులో 30 గోదాములు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎఫ్ ఎఫ్ సి (ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్)లో ఉత్పత్తుల తయారీదారులకు అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. పొదుపు మహిళలు, యువతీ, యువకులు ఎవరైనా ఉత్పత్తులు తయారు చేసుకుంటామని ముందుకు వస్తే వారికి కేటాయిస్తామన్నారు. అన్ని మౌలిక సదుపాయాలు ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రహదారులు, విద్యుత్, భవనం, గోదాములు, మరుగుదొడ్లు వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఇక్కడకు వచ్చి తమ ఉత్పత్తులు ప్రారంభించడానికి అన్ని సిద్ధం చేస్తామన్నారు. అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. యువతి, యువకులను ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలనుగా మార్చాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి చిన్న, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు ఎంతగానో సహకరిస్తున్నాయన్నారు. అన్ని రకాల ఉత్పత్తులకు ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కేంద్రంగా మారనుందన్నారు. రైతుల సైతం తమ పంటలను నిల్వ చేసుకునేలా గోదాములు నిర్మించనున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయడానికి ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు వెళ్తున్నారని చెప్పారు. పార్కుల నిర్మాణం, అందులో మౌలిక సదుపాయాలు కల్పించడం ఔత్సాహికులకు ఎంతో మేలు చేసినట్లేనన్నారు. చిన్నచిన్న ఉత్పత్తులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఎంతో సహకరిస్తున్న విషయాలను ప్రజలు గుర్తించాలన్నారు. ముఖ్యంగా యువతీ, యువకులకు ప్రభుత్వం కల్పించే గొప్ప అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పరిశ్రమల స్థాపనతో యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా దొరుకుతాయని బాపట్ల పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ సలకల రాజశేఖర్ బాబు తెలిపారు. ఎన్నికల ముందు కూటమి ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా అమలులోకి తెస్తోందన్నారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడానికి మౌలిక సదుపాయాలన్నీ ప్రభుత్వమే కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, ఏపీఐఐసీ గుంటూరు జోనల్ మేనేజర్ నరసింహారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వై రామకృష్ణ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# యుద్ధభూమిలో ఒలికిన మురళీనాయక్ రక్తం... భరతమాత నుదిటన అద్దిన సింధూరతీ..

### ఆర్మీ జవాన్లకు నిజంగా మనందరం రుణపడి ఉన్నాం
### కొల్లేరు ప్రజా సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి




**దెందులూరు మే 10 నవభూమి :**దాయాది దేశం పాకిస్తాన్తో జరుగుతున్న యుద్ధంలో భారత ఆర్మీ జవాన్, తెలుగుతల్లి ముద్దుబిడ్డ, సత్యసాయిజిల్లా, గోరంట్ల మండలం, కల్లితండా గ్రామానికి చెందిన మురళీ నాయక్ వీరమరణం పొందడం బాధాకరమాని వీర జవాన్ అందరి మనసులో కోట్లాది భారత దేశ ప్రజల మనసుల్లో ఉంటాడని తెలుగుదేశం పార్టీ దెందులూరు నియోజకవర్గ మహిళా నాయకురాలు కొల్లేటి సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు.లిభరతమాత ఒడిలో, యుద్ధం చేస్తూ ఒరిగిన ఈ తెలుగు సైనికుడికి నా జోహార్లు. అర్పిస్తున్నామని ఎంతమంది పాకిస్తాన్ వాళ్ళ వచ్చిన మా భారతదేశాన్ని ఎవరు ఏమి చేయలేరని కొల్లేరు సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర ఉమాదేవి అన్నారు.

# అంబేద్కర్ పివి రావు విగ్రహాలకు ఘన నివాళి ఎమ్మెల్యే ఆనందరావు







**ఉప్పలగుప్తం (నవభూమి)**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం,చల్లపల్లిలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి గజమాల అలంకరణ మరియు శ్రీ పివి రావు గారి విగ్రహానికి గజమాల అలంకరణ గావించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు గారు, అమలాపురం నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గొల్లకోటి చిన్న టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయల చెల్లయ్యనాయుడు , నిమ్మకాయల రాజు , పోలిశెట్టి శివాజీ , సుంకర చిన్నబ్బాయి , కాట్రు ఆనందరావు కుసుమే వెంకన్న జల్లి రాంజి ,పరమట వెంకటేశ్వరరావు, జంగా శ్రీను రొక్కల సందీప్ , కొల్లు ప్రశాంత్ పొలమూరి సత్యనారాయణ,ప్రెసిడెంట్- పరమట వెంకటేశ్వరరావు వైస్ ప్రెసిడెంట్ కొల్లు నాగేశ్వరరావ కట్రుఆనందరావు,బుడితి వెంకటరమణ విప్పర్తివెంకటరమణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కిషోర్ బాలికల వికాసంపై అవగాహన

### బాల్య వివాహాలను అరికడదాం :సూపర్వైజర్ రాధా

**మర్రిపాడు (నవభూమి ) :** మండల కేంద్రమైనమర్రిపాడులోని సెక్టార్ లోని మర్రిపాడు మిక్స్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో కిషోర్ బాలికా వికాసం పై అవగాహన కార్యక్రమం జసరిగింది.ఈ కార్యక్రమం లో సెక్టార్ సూపర్వైజర్ రాధ పాల్గొని మాట్లాడుతూ కిషోరీ బాలికా వికాస్ ప్రధాన ఉద్దేశం కిషోరీ వ్యక్తిత్వ అభివృద్ధి, ఆరోగ్యం, విద్య, సామాజిక స్థాయిలో భాగస్వామ్యాన్ని పెంచడం.బాలికలకుఆరోగ్యం, పోషకాహారం, లైఫ్ స్కిల్స్ వంటి వాటిపై అవగాహన కల్పించాలన్నారు.బాల్య వివాహాల నిర్వహణ నిరోధక చట్టం, చిన్న వయస్సులో పెళ్లి చేసుకుంటే కలిగే అనర్థాలను,, బాలికలకు ఆరోగ్య పరీక్షలు, శారీరకంగా వచ్చే మార్పులు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ వర్కర్లు చంద్రకళ, శాంతమ్మ కిషోర్ బాలికలు పాల్గొన్నారు.



# డిజిపి నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ



**బాపట్ల – నవభూమి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా శనివారం రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎస్పిలు ఆపై స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, ఇతర పలు అంశాల గురించి సమీక్షించారు. ఈ సమావేశానికి బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి స్థానిక క్యాంప్ కార్యాలయం నుండి హాజరైనారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా.., రాష్ట్రంలోని వివిధ జిల్లాల ఎస్పీలు ఆపై స్థాయి అధికారులతో రాష్ట్ర డిజిపి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం ఏర్పాటు చేశారు. భద్రత ప్రమాణాలను పెంపొందించుకుని, శాంతి భద్రతల పరిరక్షణ, గంజాయి వంటి మాదక ద్రవ్యాలను అరికట్టుట, సీసీ కెమెరాల ద్వారా బోర్డర్ చెక్ పోస్టులను పరిశీలించుట, నిర్మానుష్య ప్రదేశాల్లో నేరాలు అధికంగా జరగటానికి అవకాశం ఉన్న ప్రాంతాల్లో డ్రోన్ ల ద్వారా నిఘా ఏర్పాటు చేసే విధానం, పాత నేరస్తుల కదలికల పై నిఘా ఉంచడం.., జిల్లాలతో ఉన్న సరిహద్దు ప్రాంతాలు, జిల్లాలోని ముఖ్యమైన ప్రాంతాల్లో నాకాబంది, వాహనాలు తనిఖీలు నిర్వహించడం.., గంజాయి వినియోగించేవారు అమ్మే వారి మీద నిఘా.., పోలీస్ సిబ్బంది యొక్క సంక్షేమం తదితర అంశాల విషయాల పై సమీక్షించి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేసారని తెలిపారు.జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఎటువంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ప్రజలకు సేవలందించుటకు జిల్లా పోలీస్ యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు. మీ పరిసర ప్రాంతాల్లో ఏమైనా అనుమానస్పద వస్తువులు కానీ, వ్యక్తులు కానీ గమనిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు గాని లేదా 100/112 నంబర్ కి కానీ ఫోన్ చేసి తెలియపరచాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## ఘనంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు కాసు జన్మదిన వేడుకలు



**ఉప్పలగుప్తం (నవభూమి):** ఉప్పలగుప్తం మండలం ఉప్పలగుప్తం గ్రామపంచాయతీ పరిధి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు చిక్కం కాసు జన్మదిన వేడుకలు శనివారం ఆయన స్వగృహమునందు ఘనంగా నిర్వహించి కేక్ కటింగ్ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ యువత చిక్కం ఉమేష్, మధుర ప్రతాప్, మధుర శ్రీను, నూకల వేణు, మధుర్ కృప, తదితరులు పాల్గొన్నారు

## బసినేని పల్లెలో బోరు మరమ్మతులు....



**సీతారామపురం, (నవభూమి) :** సీతారాంపురం మండలంలోని బసినేనిపల్లి గ్రామంలో బోరు నీరు అందకపోవడంతో, ఈ వేసవి కాల దృశ్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శనివారం ఈ విషయం తెలుసుకొని ఇంజనీరింగ్ సహాయకులు బాలినేని ప్రవీణ్ కుమార్ స్పందించి దగ్గర ఉండి బోరు మరమ్మత్తులు నిర్వహించారు. ఈ విషయంపై గ్రామ ప్రజలు హర్షం వ్యక్తపరిచారు. రెండవ శనివారం, విధి నిర్వహణకు సెలవు అయినప్పటికీ, ప్రజల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరించిన ఇంజనీరింగ్ సహాయకులు బాలినేని ప్రవీణ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకొలను సురేష్ రెడ్డి, ఉన్నారు...

## ఎంపి అంబికా లక్ష్మీనారాయణ సోదరి వేదవతి మృతి

**అంబికాను ఫోన్లో పరామర్శించిన సీఎం చంద్రబాబు**

**ఫ్లైట్లో మహిళ బాడీని తరలింపు**




**అనంతపురం మే 10 నవభూమి :** ఉత్తర కాశీలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చెల్లెలు వేదవతి మరణించారు. ఆయన బావ తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఫోన్లో అంబికా లక్ష్మీనారాయణ ని పరామర్శించి ధైర్యంగా ఉండాలని, గాయపడిన బావ నూ మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తీసుకెళ్లాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు ప్రభుత్వమే చేస్తుందని తెలియజేశారు. ఆదివారం ఉదయం రెండు చార్టెడ్ ఫ్లైట్లు డెహ్రాడూన్కు పంపుతామని, ఒకదాంట్లో చెల్లి బాడీని, మరొకదాంట్లో బావా ని తీసుకుని మెరుగైన వైద్యం కోసం హైదరాబాదు రావాలని సూచించారు. ఈ సందర్భంగా ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకి, సర్వదా రుణపడి ఉంటామని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## 15న మోద కొండమ్మ అమ్మవారి పండుగ మహోత్సవంపై మండల స్థాయి అధికారుల సమావేశం



**మాడుగుల మే 10 నవభూమి :** మాడుగుల : ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దైవం మాడుగుల ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవం జూన్ 3 న జరగనున్న నేపథ్యంలో మే 15 న మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎంపిడిఓ కె.అప్పారావు తెలిపారు. మోద కొండమ్మ ఆలయం వద్ద జరిగే ఈ సమావేశంలో పండుగ నిర్వహణపై ఆలయ కమిటీ ప్రతినిధులు, అధికారులు ప్రత్యేకంగా చర్చించి ప్రణాళిక సిద్దం చేయనున్నట్లు ఆయన తెలిపారు.కావున ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఆలయ కమిటీ ప్రతినిధులు తప్పని సరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## డాక్టర్ పివి రావు 76వ జయంతి



**పెద్దపంజాణి నవభూమి న్యూస్ మే 11 :** పెద్దపంజాణి మండలం మాల మహానాడు మండల అధ్యక్షుడు మంజునాథ్ ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపకులు డాక్టర్ పివి రావు గారి 76వ జయంతి వేడుకలు ఆయన ఎస్సీ ఎస్టీ వర్గాలకు ఎన్నో అహర్నిశలు కృషిచేసి ఎన్నో సాంఘిక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొని మాలల ఐక్యత కోసం ఐఏఎస్ ఉద్యోగానికి రాజీనామా చేసి మాలల చైతన్యం కోసం పోరాడ పోరాడి వాళ్లను ఐక్యత చేసి ఎన్నో కార్యక్రమాలు చేశారు ఆయన ఈరోజు మా మధ్య లేడని బాధతో ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని కోరుకుంటూ ఈ కార్యక్రమంలో ఓదోటి రెడ్డప్ప దర్శనం పల్లి శివయ్య మీసాల జయప్ప పెద్దపంజాణి తిప్పయ్య కేశవులు సుబ్రహ్మణ్యం నాగరాజా రంగప్ప మరియు మలా మహానాడు సంఘ సభ్యులు అందరూ కలిసి జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది.

## ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే

# సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

- ◆ 12 కోట్లతో నిర్మిస్తున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నారాయణ
- ◆ రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**నెల్లూరు,మే 10,(నవభూమి)::** రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అగ్రతాంబూలం వేస్తుందని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ అన్నారు.శనివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని భగత్ సింగ్ కాలనీ ఎదురుగా ఏపీఐఐసి ఎమ్ ఎస్ ఎంఈ పార్క్ రూ. 12 కోట్లతో నిర్మిస్తున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ కు మంత్రి పొంగూరు నారాయణ,పలు శాఖల అధికారులు,స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో 175 నియోజకవర్గాల్లో పారిశ్రామికవాడలను అభివృద్ధి చేసి చిన్న మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.పరిశ్రమల ఏర్పాటుకు ముందుకొచ్చే వారికి ప్రభుత్వం తరఫున అన్ని విధాల రాయితీలను అందిస్తామని మంత్రి పేర్కొన్నారు. రూ. 12 కోట్ల తో భగత్ సింగ్ కాలనీ ఎదురుగా ఏపీఐఐసీ ఎమ్ ఎస్ ఎంఈ పార్క్ వద్ద జిం2 బిల్డింగ్ ను ఏర్పాటు చేసి చిన్న తరహా పరిశ్రమలకు కేటాయిస్తామని చెప్పారు.పరిశ్రమల ఏస్పాటుతో యువతకు పెద్ద ఎత్తున ఉపాధి ఉద్యోగ అవకాశాలు లభించి తద్వారా రాష్ట్రాభివృద్ధి సాకారమవుతుందని మంత్రి వివరించారు. పేద మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు.రాష్ట్రంలోనే మొదటిసారిగా నెల్లూరు సిటీలో ప్లోటెడ్ ఫ్యాక్టరీ కి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉందన్నారు. ఇలాంటి షెడ్ లతో పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు.పరిశ్రమలు నెలకొల్పాలంటే ఎక్కువ స్థలం కావాలని, ఫ్యాక్టరీకి అవసరమైన నీరు,విద్యుత్,ఇలా ఎన్నో రకాల సదుపాయాలు కల్పించాలని,భూమి దొరకకుంటే ఫ్యాక్టరీలు పెట్టేందుకు అవకాశం ఉండదని, భూమి కావాలంటే.. టౌన్ లకు దూరంగా ఏదొక పల్లెటూరు కు దగ్గరగా వెళ్లిపోవాల్సి వస్తుందని,ఇలాంటి సమస్యలకు ఫుల్ స్టాప్ పెడుతూ.. పట్టణాల్లో పారిశ్రామికవాడలను అన్ని వసతులతో ప్రభుత్వం అభివృద్ధి చేసి పరిశ్రమలకు కేటాయిస్తుందని మంత్రి వివరించారు.ఉద్యోగాలు చేసే వారికి కంపెనీలు అందుబాటులో ఉండాలని ప్రభుత్వం ఆలోచన చేసిందని,ఆలోచనతో వచ్చిందే ఈ ఫ్లోటెడ్ ఫ్యాక్టరీ షెడ్ అని మంత్రి నారాయణ చెప్పారు.ఫ్లోటెడ్ షెడ్ కు రెండు,మూడెకరాలు ఉంటే సరిపోతుందన్నారు.మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ కడతామన్నారు.వాటిని పరిశ్రమలు ఏర్పాటుచేసుకునేందుకు వీలుగా డివైడ్ చేస్తారన్నారు.భగత్ సింగ్ కాలనీ వద్ద ఏపీఐఐసీ రెండెకరాల 40 సెంట్లు స్థలం కొనుగోలు చేసి ఈ షెడ్ ను నిర్మిస్తుందన్నారు. మొత్తం 12 కోట్లతో జి ం2 విధానంలో ఇక్కడ మల్టీ స్టోర్డ్ బిల్డింగ్ నిర్మిస్తారన్నారు. ఈ బిల్డింగ్ లో 26 యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.ఇక్కడ అన్ని రకాల ప్రాథమిక మౌలిక సదుపాయాలు ఉన్నాయని, గ్రౌండ్ ఫ్లోర్లో 14357చదరపు అడుగుల విస్తీర్ణంలో 7 యూనిట్లు,ఫస్ట్ ఫ్లోర్లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణం లో 9 యూనిట్లు,సెకండ్ ఫ్లోర్ లో 13980 చదరపు అడుగుల విస్తీర్ణం లో 10 యూనిట్లు ఏర్పాటుచేసుకునేలా డివైడ్ చేస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి,ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి,నగర కమిషనర్ నందన్,ఆర్డీవో అనూష,ఏపీఐఐసి జోనల్ మేనేజర్ శివకుమార్ , పరిశ్రమల శాఖ జిఎం ప్రసాద్,మాజీ మున్సిపల్ చైర్పెర్సన్ తాళ్ళపాక అనురాధ,మాజీ జడ్పీటీసీ విజేతా రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు జమీర్,టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు,కార్పొరేటర్ షఫియాబేగం,క్లస్టర్ ఇంచార్జ్ జహీర్,టీడీపీ నేతలు పాల్గొన్నారు.

# వరుస చోరీలతో బెంబేలు



**కోడూరు-నవభూమి:** మండలంలో వరుస చోరీలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. గత సంవత్సరం నుంచి దొంగలు హల్చల్ చేస్తున్నారు. ఇళ్లను, ఆలయాలను లక్ష్యంగా చేసుకుని ఇళ్లలో ఎవరూ లేని సమయంలో దొంగలు చోరీలకు పాల్పడుతున్నారని జనం వాపోతున్నారు. మండలంలో ఇప్పటికే చాలా గుళ్లు, ఇళ్లల్లో చోరీలు జరిగాయి. అందులో భాగంగానే గురువారం రాత్రి పాయలకుంట్ల గ్రామంలో ఓబులేసు అనే వ్యక్తి ఇంటిలో చోరీ జరిగింది. అలాగే నల్లగొండ నరసింహస్వామి, ఎర్రిఓబన్న బావి ఆంజ నేయస్వామి, పల్నాటి అంకాలమ్మ గుడిలో, అభయాంజనేయస్వామి గుడిలో, మున్నెల్లి శివాలయంలో బి.కోడూరు, పాయలకుంట్ల, రామచంద్రాపురం గ్రామాల్లో చోరీలు అధికంగా జరుగుతున్నాయి. దీంతో మండల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని ఒక్క పాయలకుంట్ల గ్రామంలోనే బొమ్మన అంకయ్య ఇంటిలో, అలాగే సంగటిపల్లె కొండయ్య ఇంటిలో సరుడు అపహరించారు. అలాగే పాయలకుంట్ల గ్రామానికి చెందిన రాములవారి గుడిలో బంగారు వస్తువులు అపహరించారు. బికోడూరు నడిబొడ్డున ఓ ఇంటిలో మహిళ నిద్రిస్తుండగా మాంగల్య సరుడు అపహరించారు. అయ్యవారిపల్లె గ్రామంలో వినాయకుడి గుడిలో ఇప్పటికే రెండు సార్లు హుండీ చోరీ జరిగింది. ఈ విషయమై అప్పట్లో స్థానికులు పోలీసుల కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇలా రోజూ చోరీలు ఏదో ఒక చోట జరుగుతూనే ఉన్నాయి.పట్టపగలే నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి గుడిలో చోరీఇటీవల కాలంలో బద్వేలు-పోరుమామిళ్ల మెయిన రోడ్డు ఎర్రిఓబన్న బావి సమీపాన తూర్పుకొండ దడిన వెలసిన పురాతన నల్లగొండ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో చోరీ జరిగింది. అప్పట్లో దాదాపుగా 14లక్షల రూపా యల సొమ్ములు అపహరణ జరిగింది. బి.కోడూరు పోలీసుస్టేషనకు కూత వేటు దూరంలో ఉన్న సగిలేటిలో హుండీ పడవేసి బికోడూరు స్టేషనుకే దొంగలు సవాల్ విసిరి వెళ్లారు. అప్పట్లో ఆ దొంగతనం సంచలనం రేపింది. నల్లగొండ నరసింహస్వామి గుడిలో ప్రతి నెలా స్వాతి నక్షత్రం రోజున దాదా పుగా 1500 మంది భక్తులు వస్తుంటారు. అలాగే ప్రతి శని, సోమ వారాలు భక్తులు వచ్చి హుండీలో విరివిగా స్వామివారికి కానుకలు వేస్తుంటారు. నల్లగొండ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పట్టపగలే చోరీ జరిగి ఇన్ని రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు దొంగలను పట్టుకోలేదని ఆలయ ధర్మకర్త లక్ష్మిరెడ్డి తెలిపారు.పల్నాటి అంకాలమ్మ తల్లి ఆలయంలో..మండల పరిధిలోని రాజుపాలెం గ్రామ సమీపాన వెలసిన పురాతన పల్నా డు అంకాలమ్మ తల్లి గుడిలో చోరీ జరిగింది. నిత్యం ప్రజలు సంచరించే ప్రదేశం బద్వేలు- పోరుమామిళ్ల మెయిన రోడ్డు నుంచి మున్నెల్లి-బికోడూరు వెళ్లే రహదారికి ఆనుకుని గుడి ఉంది గుడి చుట్టూ పొలాలు, రైతులు ఎప్పుడూ తిరుగుతుంటారు. ఆ గుడిలో వెల్డింగు మిషనతో వాకిళ్లు తొలగించి దాదాపు రూ.8లక్షలు విలువ చేసే ఆభరణాలు అపహరించారు. అప్పట్లో గ్రామస్థులం తా కలిసి ఫలానా వ్యక్తులు దొంగతనం చేశారని మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు.నిఘా పెంచి చోరీలను అరికడతాంమండలంలో జరుగుతున్న వరుస చోరీల విషయమై బి.కోడూరు ఎస్ఐ వెంకటసురేశను వివరణ కోరగా తాను కొత్తగా వచ్చానని, దొంగతనాలపై ఇక మీదట గట్టి నిఘా పెడుతామన్నారు. గుళ్లల్లో, ఇళ్లల్లో చోరీలు జరిగే వారిని పట్టుకుంటామని ఎట్టిపరిస్థితుల్లో వారిని వదలబోమని తెలిపారు.

# నీటి ప్రాజెక్టులకు గండం



**విశాఖపట్నం-నవభూమి :** నగరవాసులకు తాగునీరు అందించే ప్రాజెక్టుల నిర్వహణకు నిధులు లేక జల వనరుల శాఖ నానా ఇబ్బందులు పడుతుంది. వైసీపీ పాలనలో ప్రాజెక్టుల నిర్వహణను గాలికొదిలేయడంతో వాటి పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ ఏడాది వర్షాకాలంలోగా రైవాడ, మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ల గేట్లు మరమ్మతులు చేయకపోతే ప్రమాదమని జల వనరుల శాఖ ఇంజనీర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. గేట్ల మరమ్మతులకు నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా, జీవీఎంసీ నుంచి బకాయిలు వసూలు చేసుకోవాలని సలహా ఇచ్చింది. జీవీఎంసీ నుంచి రూ.210.83 కోట్లు రావలసి ఉన్నట్టు జల వనరుల శాఖ అధికారులు చెబుతున్నారు.నగరానికి తాగునీరు, గ్రామీణ ప్రాంతంలో రైతులకు సాగునీటి కోసం దశాబ్దాల క్రితం రైవాడ, మేహాద్రిగెడ్డ, తాటిపూడి, గంభీరం జలాశయాలను నిర్మించారు. గంభీరం తప్ప రైవాడ, మేహాద్రిగెడ్డ, తాటిపూడి నుంచి ఏడాది పొడవునా నగర అవసరాలకు నీరు సరఫరా అవుతుంది. గంభీరం నుంచి నాలుగు నెలలు నీరు అందుతుంది. ప్రస్తుతం రైవాడ నుంచి 27 ఎంజీడీ (మిలియన్ గ్యాలన్స్ పర్ డే) తాటిపూడి నుంచి 11, మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ నుంచి 8, గంభీరం నుంచి 2...మొత్తం 48 ఎంజీడీల నీరు నగరానికి సరఫరా చేస్తున్నారు. ప్రాజెక్టుల నుంచి వచ్చే నీటిని జీవీఎంసీ శుద్ధి చేసి ప్రజలు, పరిశ్రమలు, వాణిజ్య సంస్థలకు విక్రయిస్తోంది. నీరు సరఫరా చేసే ప్రాజెక్టుల నిర్వహణ, ఉద్యోగులకు జీతాలు, మరమ్మతులు బాధ్యత మాత్రం జల వనరుల శాఖ చూసుకోవాల్సి ఉంటుంది. అయితే నీటిని వ్యాపార అవసరాలకు విక్రయిస్తున్న జీవీఎంసీ...జల వనరుల శాఖకు మాత్రం సొమ్ములు చెల్లించడం లేదు. తాటిపూడి రిజర్వాయర్ నుంచి వచ్చే నీటికి ఎప్పటికప్పుడు సొమ్ములు చెల్లిస్తున్నా మేహాద్రిగెడ్డ, రైవాడ, గంభీరం విషయం పట్టించుకోవడం లేదు.బకాయిల చెల్లించాలని కోరుతూ జీవీఎంసీకి జల వనరుల శాఖ ఏటా ఒకటి లేదా రెండుసార్లు లేఖలు రాస్తోంది. జల వనరుల శాఖ వద్ద ఉన్న సమాచారం మేరకు 2008 డిసెంబరు 10న తొలిసారిగా లేఖ రాశారు. చివరగా గత ఏడాది నవంబరు 12 వరకు సుమారు 30 లేఖలు రాసింది. గత ఏడాది మాత్రం రూ.1.2 కోట్లు విడుదల చేసింది. తాజాగా బకాయిలపై లెక్కలు తీయగా రైవాడ ప్రాజెక్టుకు సంబంధించి రూ.156 కోట్లు, మేహాద్రిగెడ్డకు రూ.49.73 కోట్లు, గంభీరం ప్రాజెక్టుకు రూ. 4.39 కోట్లు, తాటిపూడికి రూ.0.74 కోట్లు చెల్లించాల్సి ఉంది.మరో రెండు నెలల్లో వర్షాకాలం ప్రారంభం కానున్నందున రైవాడ, మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ గేట్లు కొన్నింటికి తక్షణమే మరమ్మతులు చేయాల్సి ఉందని, నిధులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని జల వనరుల శాఖ కోరింది. ఆ రెండు ప్రాజెక్టుల నిర్వహణకు సంబంధించి బడ్జెట్లో నిధులు కేటాయించేందుకు ఎటువంటి అవకాశం లేదని పేర్కొన్న ప్రభుత్వం, నీరు తీసుకుంటున్న జీవీఎంసీ నుంచి బకాయిలు వసూలుచేయాలని స్పష్టంచేసింది. అయినా మేహాద్రిగెడ్డ రిజర్వాయర్కు ఆరు గేట్లు ఉండగా రెండు పూర్తిగా శిథిలమయ్యాయని, వర్షాకాలంలో పైనుంచి వచ్చే వరదను విడిచిపెట్టే సమయంలో ప్రమాదం చోటుచేసుకునే అవకాశం ఉందని, అందువల్ల రూ.3.2 కోట్లు తక్షణమే విడుదల చేయాలని రెండోసారి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. జీవీఎంసీ నుంచి బకాయి వసూలు చేసుకోవాలని మరోమారు ప్రభుత్వం తేల్చిచెప్పింది. రైవాడ, మేహాద్రిగెడ్డ, గంభీరం, తాటిపూడి రిజర్వాయర్ల నిర్వహణ, గేట్ల దుస్థితిపై విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ విభాగం జల వనరుల శాఖను అప్రమత్తం చేసింది. తక్షణమే జీవీఎంసీ నుంచి కొంతమేర బకాయిలు రాబట్టుకుని నిర్వహణ పనులు చేపట్టాలని సూచించింది. కాగా రైవాడ, మేహాద్రిగెడ్డ రిజర్వాయర్ ప్రాజెక్టుల నిర్వహణ గురించి జల వనరుల శాఖ విశాఖ సర్కిల్ ఎస్ఈ కేవీఎన్ స్వర్ణకుమార్ వద్ద ప్రస్తావించగా జీవీఎంసీ నుంచి నిధులు వచ్చిన వెంటనే మరమ్మతులు చేస్తామన్నారు. బకాయిలు విడుదల చేయాలని పదేపదే కోరుతున్నామని పేర్కొన్నారు.

## శతాధిక నాటక రచయిత కొర్రపాటికి బాపట్లలో 103వ జయంతి వేడుకలు

**శతాధిక నాటక రచయిత సంఘం నివాళి**



**బాపట్ల, మే 10 (నవభూమి):** శతాధిక నాటక రచయిత, నవ యువ నటుల స్ఫూర్తి ప్రదాత డాక్టర్ కొర్రపాటి గంగాధరరావు 103వ జయంతి సభ బాపట్ల సాహితీ భారతి కార్యాలయంలో జరిగింది. సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహ వర్మ అధ్యక్షత వహించిన ఈ సభలో ఆయన మాట్లాడుతూ 1950-60 దశకాల్లో కొర్రపాటి వారి నాటకాలు ప్రతిరోజూ ఏదో ఒక వేదికపై ప్రదర్శితమయ్యేవని గుర్తు చేశారు. ముఖ్య అతిథి అబ్దుల్ ఖాదర్ జీలాని మాట్లాడుతూ ఆయన 130 నాటకాలు, నాటికలు, 12 రేడియో నాటికలు రచించారని తెలిపారు. సాహితీ భారతి ఉపాధ్యక్షులు మర్రి మాల్యాద్రి రావు మాట్లాడుతూ వైద్యుడిగా ఉంటూనే సాహిత్యం ద్వారా సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి ఆయన కృషి చేశారని కొనియాడారు. సాహితీ భారతి కోశాధికారి ఆదం షఫీ మాట్లాడుతూ స్త్రీ పాత్రలు లేని నాటికలు రచించి యువ కళాకారులకు స్ఫూర్తినిచ్చారని చెప్పారు. దగ్గుమల్లి శామ్యూల్ ఆయన ఇద్దరు మిత్రులు, మాయని మమత సినిమాలకు సంభాషణలు అందించారని తెలిపారు. ఈ సభలో ఎంజాకబ్ కస్తూరి శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామ చంద్రమూర్తి, కాళిదాసు పలువురు సాహితీవేత్తలు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ఘనంగా చింతలపూడి ఎమ్మెల్యే రోషన్ బాబు జన్మదిన వేడుకలు

**జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వందలాదిమంది పార్టీ నాయకులు కార్యకర్తలు**



**దెందులూరు మే 10 నవభూమి :** ఏలూరుజిల్లా.చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు మనందరి ప్రియతమ నాయకులు లిశ్రీ సొంగా రోషన్ కుమార్ కిలి జన్మదిన సంద్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు .చింతలపూడి నియోజకవర్గం నాయకులు లినందిగం సీతారామ తిలక్ (బాబీ), ముసునూరు రాము ,కూరపాటి రత్తయ్య , బొల్లినేని సుధా ,నందిగం శ్రీధర్ . పలువురు నాయకులు, కార్యకర్తలు బొకేను శాసనసభ్యులు రోషన్ బాబుకు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల్లో ఘనంగా మాతృ దినోత్సవ వేడుకలు

**దెందులూరు మే 10 నవభూమి :** దెందులూరు మండలంలోని దెందులూరు కొవ్వలి సోమవరపాడు సెక్టార్ల పరిధిలో ఉన్న అంగన్వాడి కేంద్రాల్లో మాతృ దినోత్సవ వేడుకలు సెక్టార్ సూపర్వైజర్లు చిట్టమ్మ శ్రీదేవి పద్మభూషణం ఆధ్వర్యంలో నిర్వహించారు.మాతృ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ పెదపాడు ప్రాజెక్టు పరిధిలో గల దెందులూరు మండలంలోని పోతునూరు సెక్టార్ దోసపాడు గ్రామం నందు మాతృ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రీస్కూల్ పిల్లల తల్లులు అంగన్వాడీ కార్యకర్తలు పి అనితకుమారి, సిహెచ్ మేరి రత్న, సెక్టర్ సూపర్వైజర్ హాజరైనారు,



నవభూమి
www.navabhoomi.in
9 | విజయవాడ
ఆదివారం
11,మే,2025



# ప్రధానమంత్రి ఫండ్‌కి విరాళం అందించడం అభినందనీయం

**అనంతపురం, మే 10 నవభూమి :** ప్రధానమంత్రి ఫండ్ కి విరాళం అందించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో అనంతపురం నగరంలోని రామచంద్రనగర్ కు చెందిన వెబ్సైట్ డిజైనర్ పిజి.సురేష్, ఆయన భార్య పిజి.రాజేశ్వరి, వారి కుమార్తెలు పిజి.సత్య, చెస్ ప్లేయర్ అయిన శ్రావణిలు ప్రధానమంత్రి ఫండ్ కి 52 వేల రూపాయల విలువ చేసిన చెక్కులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ కి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రధానమంత్రి ఫండ్ కి విరాళం అందించడం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా వెబ్సైట్ డిజైనర్ పిజి.సురేష్ మాట్లాడుతూ భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల మధ్య దేశం కోసం తమ వంతు బాధ్యతగా ఉద్యోగం చేసే పెద్దమ్మాయి పిజి.సత్య 25 వేల రూపాయలను, చెస్ ప్లేయర్ అయిన శ్రావణి 25 వేల రూపాయలను, మొత్తం కలిపి 52 వేల రూపాయలను విరాళంగాఅందించామన్నారు. తమ తండ్రి పిజి.కొండప్ప స్వాతంత్ర సమరయోధునిగా పనిచేశారని, తాము ఆయన బాటలోనే నడుస్తూ స్వచ్ఛందంగా దేశం కోసం విరాళం అందించామన్నారు.

## మాజీ సైనికులు సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్‌సెల్



**బాపట్ల - నవభూమి :** సైనికుల, మాజీ సైనికుల సమస్యల పరిష్కారాల కోసమే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం ఏర్పాటు....రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు .బాపట్ల పట్టణం విజయలక్ష్మి పురం లోని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం కార్యాలయంలో సైనికుల కుటుంబ సభ్యులు మాజీ సైనికుల సమస్యల కోసం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్ లో పాల్గొని సైనికుల, మాజీ సైనికుల కుటుంబ సభ్యుల సమస్యలను తెలుసుకుంటున్న మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు తాంద్ర సాంబశివరావు మాట్లాడుతూ, వివిధ ప్రాంతాల నుండి మా దృష్టికి వచ్చినటువంటి సైనికుల కుటుంబ సభ్యులు , మాజీ సైనికుల సమస్యల పరిష్కారాల కోసం ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులతోను, రాజకీయ నాయకులతోను ఆయా ప్రాంతాల స్తానిక ప్రజా ప్రతినిధులతో ను సంప్రదించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం తరపున మాజీ సైనికుల, కుటుంబ సభ్యుల సమస్యల పరిష్కారాలకై నిరంతరం ప్రయత్నిస్తాం అని తెలియ జేశారు.

## సైనికుల సహాయనిధికి చీరాల వాసి విరాళం

### జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**బాపట్ల-నవభూమి :** సైనికుల సహాయ నిధికియుఎస్ఏలో నివాసం ఉండే ఎన్ ఆర్ ఐ అయినా జిల్లాకు చెందిన చీరాల పట్టణ వాసి ఐదు లక్షల రూపాయలు విరాళం అందించడం అభినందనీయమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ కొనియాడారు. భారతదేశ సైనికుల సహాయనిధికి అందించవలసిందిగా కోరుతూ ఐదు లక్షల రూపాయల చెక్ ను యు ఎస్ ఏ లో ఉంటున్న బాపట్ల జిల్లా చీరాల పట్టణానికి చెందిన ఎన్ఆర్ఐ శనివారం జిల్లా ఎస్పీకి చీరాల ఒకటో పట్టణ ఇన్స్పెక్టర్ సుబ్బారావు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ భారత సైనికులు దేశ భద్రత కోసం నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తున్నారన్నారు. వారిని గౌరవించడమే కాదు, ఇటువంటి విపత్కర సమయాల్లో సాయంగా నిలవడం ప్రతి పౌరుడి బాధ్యతని తెలిపారు. ఈ సందర్భంలో బాపట్ల జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐ చూపిన ఉదారత అభినందనీయమని కొనియాడారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ దేశానికి సేవ చేయాలనే తపన వారి చర్యలో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఇలాంటి విరాళాలు అందించేవారు ఇతరులకు ప్రేరణగా నిలుస్తారన్నారు. బాపట్ల జిల్లా పోలీస్ విభాగం వారి దేశభక్తికి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతోందన్నారు.

## వీర జవాన్ మురళీ నాయక్‌కి ఘన నివాళి



**అనంతపురం మే 10నవభూమి :** పాకిస్థాన్ సైన్యంతో పోరాడి, కాల్పుల్లో వీరమరణం పొందిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన జవాన్ మురళీ నాయక్ కి నల్లమాడ యువత ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు. మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి మురళి నాయక్ అమర్ ర హై అంటూ నినాదాలు పలికారు. మురళి నాయక్ చేసిన త్యాగం ఈ నేల ఎన్నడూ మరచిపోదని, అతని తల్లి దండ్రులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. సరిహద్దులలో దేశ కోసం పోరాడుతున్న త్రివిధ దళాలకు మద్దతుగా యువత ఎప్పుడూ ముందుంటుందని అందరూ ఒకే గళంతో దేశ రక్షణ కోసం పని చేసే జవాన్లకు సంఘీభావం తెలిపారు. దేశాన్ని కాపాడుతున్నవారికి మద్దతుగా నిలవాలన్న సంకల్పం ప్రజలు అందురు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

## రథం ట్రయల్ రన్ విజయవంతం







**బాపట్ల - నవభూమి :** భావపురి శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి వారి రథోత్సవానికి ముందుగా నిర్వహించిన రథం ట్రయల్ రన్ విజయవంతంగా పూర్తయింది. భక్తుల సహకారం, నిర్వాహకుల సమన్వయం, పోలీసులు సేవా సంఘాల అంకితభావంతో ఈ కార్యక్రమం శాంతియుతంగా జరిగింది.రథాన్ని లాగేందుకు వచ్చిన భక్తుల ఉత్సాహం,భక్తి భావం చూడముచ్చటగా ఉంది. ఈ నెలలో 12.05.2025 వ తేదీన జరగబోవు స్వామి వారి రథోత్సవాన్ని మరింత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుందామని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కరోనాలోనూ.. పీక్కుతిన్నారు

**భీమవరం-నవభూమి:** 2020%-%21 సంవత్సరాల్లో కొవిడ్ మహమ్మారి సృష్టించిన విలయం అంతా ఇంతా కాదు. కరోనా పేరు వింటేనే జనం ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వణికిపోయేవారు. ఈ రోజు ఎవరి నుంచి ఎలాంటి మరణవార్త వినాల్సి వస్తుందోనని హడలిపోయేవారు. ఇలాంటి పరిస్థితుల్లో కరోనా కట్టడికి కేంద్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసింది. కానీ కొందరు అధికారులు ఈ సొమ్మును పీక్కుతిన్నారు. ఇలాంటి వారంతా ఆడిట్‌లో దొరికిపోయి ఇప్పుడు కేసులు ఎదుర్కొంటున్నారు.కరోనా సమయంలో జిల్లాలోని మున్సి పాలిటీల్లో క్వారంటైన్ కేంద్రాల ఏర్పాటు తో కొందరు అధికారులకు కలిసి వచ్చింది. కొవిడ్ బాధితులకు మాస్కులు, వాటర్ బాటిళ్లు, భోజన వసతులు కల్పించారు. రెడ్‌జోన్‌లలో ఫెన్సింగ్‌లు ఏర్పాటు చేశా రు. వీటికి మున్సిపాలిటీల్లో బిల్లులు చేసుకున్నారు. జిల్లాలో తాడేపల్లిగూడెం, భీమవరం, పాలకొల్లులోని టిడ్కో ఇళ్లల్లో క్వారంటైన్ కేంద్రాలు ఏర్పాటయ్యాయి. తాడేపల్లిగూడెం కేంద్రానికి జిల్లా నలు మూలల నుంచి బాధితులను తీసుకు వచ్చి వైద్య సేవలందించారు. ఆ తర్వాత భీమవరం నిలిచింది. కొవిడ్ బాధితులకు అక్కడ ఆశ్రయం కల్పించారు. భీమవరం లో రాష్ట్ర ఫుడ్ అండ్ సేఫ్టీ శాఖ వాటర్ బాటిళ్లను సమకూర్చింది. వైద్య ఆరోగ్య శాఖ మాస్కులు సరఫరా చేసింది. కాని, ఆ రెండు మున్సిపాలిటీ ఇచ్చినట్టు బిల్లులు చేసుకున్నారు. కాంట్రాక్టర్ జీఎస్టీలో నమో దు కాలేదు. ఫేక్ బిల్లులపై సంతకాలు చేసినట్టు ఆడిట్ అధికారులు నిగ్గు తేల్చా రు. మొత్తంపైన భీమవరం మున్సిపాలి టీలో మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమా ర్ సమయంలో రూ.1.40 కోట్లు చెల్లించా రు. అందులో అవకతవకలు జరిగాయని ఆడిట్ అధికారులు గుర్తించారు. అప్పట్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించి రికార్డులు పరిశీలించారు. కానీ ఏమీ చేయలేకపోయారు. చివరకు ఆడిట్ అధికారుల నివేదిక ఆధారంగా నిధులు దుర్వినియోగమైనట్లు తేల్చారు. అప్పటి మున్సిపల్ కమిషనర్ రమేష్‌కుమార్ సహా ఆరుగురిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. భీమవరం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ప్రస్తుత కమిషనర్ గురువారమే ఫిర్యాదుచేశారు. అది స్పష్టత లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదు. మరోసారి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. అప్పట్లో మున్సిపాలిటీ నుంచి క్వారంటైన్ కేంద్రానికి బాధ్యత వహించిన సిబ్బందిపైన కేసులు నమోదు చేసేలా దిశా నిర్దేశం చేసింది.తాడేపల్లిగూడెంలో.. తాడేపల్లిగూడెం టిడ్కో ఇళ్లల్లో క్వారంటైన్ కేంద్రం నిర్వహించారు. రోజు వేలాది మంది బాధితులకు ఆశ్రయం కల్పించారు. వారికి ఫ్యాన్‌లు, ఇతర సదుపాయాలు కల్పించేందుకు అప్పటి వైసీపీ నేత ముఖ్య అనుచరుడికి జీఎస్టీ లైసెన్స్ లేకపోయినా కాంట్రాక్ట్ ఇచ్చి రూ.1.50 కోట్లు చెల్లించారు. రెడ్ జోన్‌ల పేరుతోనూ నిధులు వెచ్చించారు. తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలోనూ కోవిడ్ పేరుతో నిధులు బొక్కేశారు. కానీ ఇక్కడ వైసీపీ నేత ఒత్తిడితో బయటకు రాకుండా సర్దుబాటు చేసుకున్నా రు. అయినా అప్పటి జిల్లా అధికారులు పెదవి విప్పలేదు.కారులోనూ కక్కుర్తి కొవిడ్ తర్వాత బాధ్యతలు చేపట్టిన మహిళా కమిషనర్ హయాంలోనూ నిధులు దుర్వినియోగం అయ్యాయని గుర్తించారు. కమిషనర్‌కు మున్సిపాలిటీ నుంచి కారు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది. అయితే కమిషనర్ ఇన్నోవా కారును సమకూర్చు కున్నారు. కాంట్రాక్ట్ ఇచ్చిన తర్వాత రోజు కారు కొనుగోలు చేసినట్టు ఆడిట్‌లో గుర్తించారు. దానికితోడు ఆమె హయాంలో డీజిల్ వినియోగం పెరిగింది. అంతకుముందు సగటున నెలకు రూ.3.50 లక్షలు వెచ్చిస్తే, కమిషనర్ శ్యామల హయాంలో రూ.4.56 లక్షలకు పెరిగింది. దీనిని ప్రభుత్వం తప్పు పట్టింది. మొత్తంగా భీమవరం మున్సిపాలిటీలో గత ఐదేళ్లలో జరిగిన దందాపై అధికారులు చట్టపరమైన చర్యలను ఎదుర్కొంటున్నారు.

# 3రోజులుగా సాగుతున్న మాక్‌డ్రిల్

**అమలాపురం-నవభూమి :** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో దేశ సంపదలో కీలకంగా ఉండే కృష్ణా గోదావరి బేసిన్ పరిధిలోని చమురు, సహజ వాయువు క్షేత్రాల వద్ద హైఅలర్ట్ ప్రకటించారు. తీర ప్రాంతం వెంబడి ఉన్న అపార చమురు నిక్షేపాలు కలిగిన ప్లాంట్ల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. శాటిలైట్ ద్వారా నిఘా పెంచారు. సముద్రం వెంబడి కోస్టుగార్డు, మెరైన్ పోలీసుల గస్తీ నౌకలు పర్యవేక్షిస్తున్నాయి. గత మూడు రోజులుగా కోనసీమలోని సముద్ర తీరం వెంబడి ఉన్న చమురు, గ్యాస్ నిక్షేపాల కేంద్రాల వద్ద సీఐఎస్ఎఫ్, పోలీసు, అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్నారు. అనివార్య పరిస్థితుల్లో సైరన్ వినిపిస్తే ప్రజలు ఎలా స్పందించాలి అనే దానిపై కూడా వారు స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు. రహదారులపై అర్ధరాత్రుళ్లు తనిఖీ లు చేస్తున్నారు. అనుమానితులను ప్రశ్నిస్తున్నారు. ఎక్కడి నుంచి వస్తున్నారు? ఎక్కడికి వెళుతున్నారు? వంటి విషయాలపై ఆరా తీస్తున్నారు. మొత్తంగా కోస్తా తీరంలో బలగాలన్నీ అప్రమత్తమయ్యాయి.తీరాన నిఘా...కోనసీమ జిల్లా పరిధిలోని అంతర్వేది నుంచి ఐ.పోలవరం మండలం హెూప్‌ఐలాం డ్ వరకు ఉన్న సముద్ర తీరం వెంబడి అపార చమురు, సహజ వాయువుల నిక్షేప కేంద్రాలు ఉన్నాయి. సముద్రపు లోతు జలాల్లో బావుల ద్వారా ఉత్పత్తి అయ్యే గ్యాస్, ఆయిల్‌ను ప్లాంట్ల ద్వారా శుద్ధిచేసి విశాఖ లేదా ఇతర రాష్ట్రాలకు తరలించడం ద్వారా వేల కోట్ల ఆదాయాన్ని ఆ సంస్థలు ఆర్జిస్తున్నాయి. జిల్లా పరిధిలోని రిలయన్స్, జీఎస్‌పీఎస్, ఎస్.యానాంలోని వేదాంత, ఓడలరేవులోని ఓఎన్జీసీ ప్లాంటు, కేశనపల్లి, కరవాక ప్రాంతాల్లో ఉన్న ప్లాంట్లతో పాటు అత్యంత కీలకంగా ఉండే నగరంలోని జీసీఎస్‌లతో పాటు కోనసీమవ్యాప్తంగా 30కు పైగా ప్రాంతాల్లో చమురు, సహజవాయువుల అన్వేషణ కేంద్రాలు ఉన్నాయి. సీఎస్ఎఫ్, అగ్నిమాపక, పోలీస్‌తో పాటు స్థానికంగా ఉండే వివిధ శాఖల అధికారుల పర్యవేక్షణలో మాక్‌డ్రిల్ నిర్వహిస్తూ ఆయా ప్రాంతాల్లోని ప్రజలను చైతన్యవంతులను చేస్తున్నారు. అగ్ని ప్రమాదాలు, పేలుళ్లు, అనుమానాస్పద వస్తువులు కనిపించినప్పుడు తీసుకోవాల్సిన చర్యలపై ఉప్పలగుప్తం మండలం ఎస్.యానాంలో రూరల్ సీఐ ప్రశాంత్‌కుమార్, మెరైన్ పోలీసులు, వేదాంత సిబ్బంది స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ప్లాంట్ల పరిసరాల్లో ప్రజల కదలికలపై నిఘా ఉంచాల్సిందిగా సూచించారు. చమురు క్షేత్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయా కంపెనీలకు చెందిన ప్రతినిధులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు సమీక్ష నిర్వహించి సూచనలు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, ఇతర వ్యక్తుల సంచారంపై నిఘా ఉంచాలని, సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు, వారి కదలికలపై కూడా నిఘాను పటిష్టం చేయాల్సిందిగా సూచించారు. సముద్రపులోతు జలాల్లో ఉన్న వివిధ సంస్థలకు చెందిన ఆఫ్‌షోర్ ప్లాట్‌ఫారాల వద్దకు నౌకలు, భారీ బోట్‌లు వంటివి ప్రయాణించకుండా కోస్టుగార్డు బృందాలు నిఘా ఉంచాయి. రిలయన్స్, గుజరాత్ పెట్రోలియం, ఓఎన్జీసీ సంస్థలతోపాటు ఇతర ప్రైవేటు సంస్థలకు చెందిన ఫ్లాట్‌ఫారాల ద్వారా చమురు, సహజవాయువుల అన్వేషణ జరుగుతోంది. మరో వైపు కాకినాడ యాంకరేజ్, డీప్‌వాటర్ పోర్టులో భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. కేసీపీఎల్‌లో కూడా వచ్చే, వెళ్లే షిప్‌లను పరిశీలిస్తున్నారు. సముద్రంలో కేజీ బేసిన్ చమురు క్షేత్రాలు సమీపంలోకి ఎవరూ రాకుండా ముమ్మర గస్తీ నిర్వహిస్తున్నారు. సీకోస్టల్‌లో ఎక్కువగా కర్మాగారాలు, ఆయిల్ రిఫైనరీలు అధికంగా ఉన్న నేపథ్యంలో స్థానిక సెక్యూరిటీ విభాగాలు అప్రమత్తంగా





ఉండాలని సూచించారు. కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు తీర ప్రాంతంలో పెట్రోలియం స్టోరేజ్ కేంద్రాలు, కర్మాగారాల్లో భద్రతా సిబ్బందిని జిల్లా పోలీ సు యంత్రాంగం అప్రమత్తం చేసింది. ఐవోసీఎల్, బీపీసీఎల్,హెచ్‌పీసీఎల్ వంటి పెట్రోలియం స్టోరేజ్ కేంద్రాలు, కార్మాగారాల్లో ఇత రులను అనుమతించొద్దని భద్రత సిబ్బందికి హెచ్చరికలు జారీచేశారు. అలాగే బాంబ్ స్క్వాడ్స్, డ్రోన్ బృందాలు, కోస్ట్ గార్డ్స్, కేఎస్‌పీఎల్ సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు.విమానాశ్రయంలో అణువణువు తనిఖీలు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో ఆంధ్ర ప్రదేశ్ ప్రత్యేక రక్షక దళం(ఏపీఎస్‌పీఎఫ్) అప్రమత్త మైంది.కమాండెంట్ కేఎన్ రావు స్వీయ పర్యవేక్ష ణలో భద్రత కట్టుదిట్టం చేశారు. ఉమ్మడి తూర్పు గోదావరిలోని అన్నవరం దేవస్థానం, కాకినాడ రిల యన్స్,ఓఎన్‌జీసీ రిగ్‌లు, యాంకరేజీ పోర్టు, రాజమండ్రి ఓఎన్‌జీసీ బేస్ పరిధిలోని కోనసీమ జిల్లాలోని కృష్ణా-గోదావరి బేసిన్ బావులు, రాజ మహేంద్రవరం విమానాశ్రయం, బ్యాంకు చెస్ట్‌ల కు ఏపీ ఎస్‌పీఎఫ్ సుమారు 800 మంది సుశిక్షి తులైన పోలీసులతో భద్రత కల్పిస్తోంది. కోనసీ మలోని గ్యాస్ పైపులైన్లను నిరంతరంగా పహారా కాస్తున్నారు. రాజమండ్రి ఎయిర్ పోర్టులో రెండంచెల భద్రత ఏర్పాటు చేశారు. వీవీఐపీ, వీఐపీ వంటి హెూదాలతో సంబంధం లేకుండా ప్రయాణికులను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. అన్నిచోట్లా నిఘా ముమ్మరం చేశారు. మెటల్, లగేజీ డిటెక్టర్లను ఏర్పాటు చేశారు. సందర్శకు లను ఇప్పటికే నిషేధించారు. రాజమండ్రి రైల్వే స్టేషన్‌లో స్వీయ రక్షణపై మాక్ డ్రిల్ నిర్వహిం చారు. రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్), ప్రభుత్వ రైల్వే పోలీసులు (జీఆర్పీ), సిబ్బంది ఎప్పుడైనా అవాంఛనీయ సంఘటనలు జరిగితే ఎలా స్పం దించాలనే దానిపై అవగాహన కల్పించారు.దేశ సరిహద్దుల్లో..మా కుమారుడు దేశ రక్షణలో భాగస్వామి కావడం ఆనందంగా ఉంది. ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో దేశ రక్షణకై పోరాడడం మామూలు విషయం కాదు.. ప్రాణాలెదురొడ్డి పోరాడాలి. మనం ఇక్కడ భయపడితే వారు అక్కడ భయపడతారు. అలా కాదు.. మనం ధైర్యంగా ఉండాలి.. వారిలో ధైర్యాన్ని నింపాలి.. ఇదీ అల్లవరం మండలం ఈటివారి గ్రామానికి చెందిన యాటి చిన శివకుమార్ తల్లిదండ్రులు గోపాలరావు, కాశీరామేశ్వరి స్పందన. మా రెండో అబ్బాయి యాటి చినశివకుమార్ 20 ఏళ్లుగా ఆర్మీ ఎయిడ్ డిఫెన్స్ విభాగంలో విధుల్లో ఉంటున్నాడు. ప్రస్తుతం భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం నెలకొన్న నేపథ్యంలో చినశివకుమార్ జమ్మూ బోర్డర్ సమీపాన ఉద్దంపూర్‌లో సైనిక విధుల్లో ఉన్నాడని వారు తెలిపారు. కుటుంబ పరంగా ఆందోళన కలిగిస్తున్నా, దేశం తరపున పోరాడుతున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు.లేదంటే అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోతామని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాగా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు ఉద్యానవన పంటలకు మేలు చేస్తాయని ఆయా రైతులు చెబుతున్నారు.

# జవాన్లకు మద్దతుగా నిలవాలి

**అనపర్తి-నవభూమి :** భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు కమ్మిన వేళ పోరాటం చేస్తున్న సైనికులకు ప్రజలంతా మద్దతుగా నిలవాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భా రత సైనికులకు సంఘీభావం ప్రకటిస్తూ శుక్రవారం అనపర్తిలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా దేవీచౌక్ నుంచి గాంధీబొమ్మ వరకు రెవెన్యూ, పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్యశాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాలు చేతబూని ర్యాలీ చేశారు. అనంతరం గాంధిబొమ్మ వద్ద జరిగిన సభలో దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ మురళీనాయక్‌కు ఘనంగా నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ పాకిస్థాన్ ఉగ్రవాదంపై మన సైనికులు చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతం కావడం మన సైనికుల అంకిత భావానికి నిదర్శనమన్నారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ మన కోసం పోరాటం చేస్తున్న సైనికుల కుటుంబాలకు బాసటగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం.రామకృష్ణారెడ్డి, ఏరి యా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ తాడి రామగురెడ్డి, సీఐ సుమంత్ పాల్గొన్నారు.మురళీనాయక్ త్యాగాన్ని దేశం మరువదు: ఎంపీ ఆపరేషన్





సిందూర్‌లో వీరమరణం పొందిన సత్యసాయి జిల్లాకు చెందిన మురళీనాయక్ కుటుంబానికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నాయక్ తల్లిదండ్రులను ఫోన్‌లో పరామర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ మురళీనాయక్ త్యాగా న్ని దేశం మరవదని, సరిహద్దుల్లో శత్రుమూకలతో పోరాడి ప్రాణాలు కోల్పోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు. నాయక్ ఇంటికి సత్యసాయి జిల్లా బీజేపీ నాయకులను పంపించి ధైర్యం చెప్పడం జరిగిందని, ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు.

## మరుగుదొడ్లు లేక ఇక్కట్లు...అవస్థల్లో ప్రయాణికులు

### ఆనం సార్ మర్రిపాడు ప్రయాణికులు అవస్థలు గమనించండి

**మర్రిపాడు (నవభూమి) :** నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే నెల్లూరు ముంబై జాతీయ రహదారిపై మర్రిపాడు నాలుగు రోడ్ల కూడలిలో ప్రయాణికులకు మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రయాణికులతో పాటు స్థానిక మహిళా వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల్లూరు ముంబై జాతీయ రహదారి కావడంతో నిత్యం వందలాదివాహనాలు రద్దీగా తిరుగుతుంటాయి. మండలం చుట్టుపక్కల గ్రామాలు మరియు మండల కేంద్రానికి అధిక సంఖ్యలో మహిళలు వస్తుండడంతో అవస్థలు పడుతున్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపార దుకాణాలు అభివృద్ధి చెందుతున్నాయి గాని దుకాణాలలో వస్తువులు కొనుగోలు కు వచ్చిన మహిళలు, ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు మూత్ర విసర్జన చేయాలంటే నరకయాతన అనుభవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రతిరోజు రాత్రి పగలు కర్నూలు అనంతపురం గుంతకల్లు కడప జిల్లాల నుండి నెల్లూరు మద్రాస్ కు ప్రత్యేకంగా బస్సులు వస్తుంటాయి. ఆ సమయంలో బస్టాండ్ కూడలిలో బస్సులు నిలిపినప్పుడు సుదూర ప్రాంతాల నుండి వచ్చిన ప్రయాణికులు మూత్ర మల విసర్జన చేయాలంటే మరుగుదొడ్లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిరు వ్యాపారాలు చేసే మహిళలు ప్రయాణికులు అధికారులకు చెప్పిన చలనంలేదు . పాలకులు పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మండల స్థాయి అధికారులు నాలుగు రోడ్ల కూడలిలో మరుగుదొడ్ల నిర్మాణానికి సహకరిస్తే గ్రామ పంచాయతీ మరుగుదొడ్ల పరిరక్షణ పరిశుభ్రత బాధ్యత తీసుకుంటూ ప్రయాణికుల అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తుందన్నారు.బస్సులు నిలిచే చోట బస్ షెల్టర్ లేకపోవడంతో ఎండలకు, వర్షాకాలం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రయాణికులు తమ ప్రాంతాలకు వెళ్లే బస్సులు వచ్చే వరకు దుకాణాలు ముందు నిల్చొని అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు.

## అంబేద్కర్ ఆశయాలు అనుగుణంగా యువత నడవాలి ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం. మే 9.(నవభూమి ప్రతినిధి )** అమలాపురం నియోజవర్గం చల్లపల్లి గ్రామంలో. శనివారం అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవా లు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నేటి యువత నడవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబు రాజు. తెలుగు యువత అధ్యక్షులు గొల్ల కోటి చిన్న. టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మకాయ ల చెల్లయ్య నాయుడు .నిమ్మకాయల రాజు. సుంకర చిన్న బాబు. పోలిశెట్టి శివాజీ. పరమట వెంకటేశ్వరరావు కుసుమ వెంకన్న కుళ్ళ ప్రశాంత్,. రొక్కాల సందీప్ .పాలమూరు సత్యనారాయణ. కాట్రు ఆనందరావు. తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ రూఫ్ టాప్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేగేశన





**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణం గడియార స్తంభం సెంటర్ లో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సోలార్ రూఫ్ టాప్ సెంటర్ ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో గొల్లపల శ్రీనివాసరావు మందపాటి ఆంధ్రియ కూచిపూడి శ్యామ్ సుందర్ పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళీ నాయక్ ఆత్మ శాంతి కోసం కొవ్వొత్తుల ప్రదర్శన

### పార్టీలకతీతంగా హాజరుకావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి పిలుపు



**అనంత పురం మే 10 నవభూమి :** ఇండియా -పాకిస్తాన్ మధ్య జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన శ్రీ సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలానికి చెందిన జవాన్ మురళీ నాయక్ మరియు వీరమరణం పొందిన జవాన్ల మృతికి సంతాపంగా నేడు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించనున్నారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. అన్ని ప్రజా సంఘాలు, కుల సంఘాలు, సామాన్య ప్రజలు హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గోరంట్ల మండలం కల్లి తాండాకు చెందిన మురళీ నాయక్ రెండు రోజుల క్రితం పాకిస్తాన్ జరిపిన కాలపుల్లో వీర మరణం పొందాడు. ఆయనతో పాటు మరి కొంతమంది జవాన్లు వీరమరణం చెందారు. వారి మృతికి సంతాపంగా అలాగే ఆయన ఆత్మకు శాంతి కలగాలన్న ఉద్దేశంతో నేడు కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. సాయంత్రం ఐదున్నర గంటలకు క్లాక్ టవర్ వద్ద నుంచి నుంచి సప్తగిరి సర్కిల్లోని అమరవీల స్థూపం వరకు ఈ ప్రదర్శన సాగనుందని ఆయన తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన సైనికుని కోసం నిర్వహించే కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.